గండ్లు పూడ్చిన చోట కట్ట ఎత్తు పెంచే పనులు వేగవంతం

7 లో..

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..



మొన్న వర్షాలు పడట్లేదని మనకు పెళ్లి చేశారు.. ఇప్పుడు వరదలు ముంచేస్తున్నాయి.. విడిపోదాం బావా..!!

సంపుటి : 22 సంచిక : 273 | మంగళవారం సెప్టెంబర్ 10 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

## నేతన్నకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త..

# రూ. 30 కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నట్టు ప్రకటన






కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 09

- » ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన
- » స్వయం సంఘాలకు రెండేసి చేనేత చీరలు
- » కోటీ 30 లక్షల చీరలు నేసే పని కల్పిస్తం
- » ఐఐహెచ్టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- » తెలుగు అకాడమీలో ఇవాళ్టి నుంచే అడ్మిషన్లు
- » ఫ్యూచర్ సిటీలో పర్మినెంట్ బిల్డింగ్ నిర్మిస్తం
- » ప్రతి విద్యార్థికీ నెల నెలా రూ. 2,500 స్టైఫండ్
- » వీలైనంత త్వరగా చేనేత సంఘాల ఎన్నికలు

చేనేత కార్మికులకు సంబంధించిన రూ. 30 కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. చేనేత కార్మికులకు పని కల్పించేందుకు రాష్ట్రంలోని స్వయం సహాయ సంఘాల్లోని 63 లక్షల మంది మహిళలకు ఏటా రెండేసి చేనేత చీరలను ఇవ్వనుందని చెప్పారు. త్వరలోనే పనులు అప్పగిస్తామని సీఎం చెప్పారు. ఇవాళ నాంపల్లిలోని లలితకళా తోరణంలో సీఎం రేవంత్ రెడ్డి ఐఐహెచ్టీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఆయన పేరుతోనే ఐఐహెచ్టీ(ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ) నెలకొల్పుతున్నట్టు చెప్పారు.

ఈ విద్యాసంవత్సరం నుంచే అడ్మిషన్లను ప్రారంభిస్తున్నామని, తాత్కాలికంఆ నాంపల్లిలోని తెలుగు అకాడమీలో క్లాసులు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రతి విద్యార్థికీ రూ. 2,500 స్టైఫండ్ ఇస్తామని వివరించారు. తర్వాత ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక హంగులతో ఇనిస్టిట్యూట్ భవనం నిర్మించి అక్కడికి షిఫ్ట్ చేస్తామని తెలిపారు. గత పాలకులు ఐఐహెచ్టీని విస్మరించారని అన్నారు.

## హైకోర్టు తీర్పు..

### పది స్థానాల్లో ఉప ఎన్నిక ఖాయం

- ▶ కాంగ్రెస్ జాతీయ పార్టీలా లేదు..
- ▶ హైకోర్టు తీర్పు చారిత్రాత్మకం..



కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 09

కాగా, తాజాగా పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'నేను, ఎమ్మెల్యే వివేకానంద వేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చింది. పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లో చర్యలు చేపట్టాలని హైకోర్టు స్పీకర్‌కు సూచించింది. స్పీకర్ హైకోర్టు నిర్ణయాన్ని గౌరవించాలి. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులపై రాష్ట్రానికి ఒక నీతి అన్నట్టుగా వ్యవహరిస్తోంది. హిమాచల్‌లో బీజేపీకి మద్దతు పలికిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు.

**కాంగ్రెస్ జాతీయ పార్టీలా లేదు..**

కాంగ్రెస్ జాతీయ పార్టీలా వ్యవహరించడం లేదు. ఉప ప్రాంతీయ పార్టీలా వ్యవహరిస్తోంది. రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్న రాహుల్ గాంధీ తెలంగాణ ఫిరాయింపులపై ఎందుకు స్పందించడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యారెక్టర్ లేదు. రాహుల్ గాంధీ అయినా తాను ఫిరాయింపులపై చెప్పిన మాటలను గౌరవించాలి. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఫిరాయింపుల చట్టాన్ని పటిష్టం చేస్తామని చెప్పారు. ఇపుడు హైకోర్టు నిర్ణయాన్ని కాంగ్రెస్ గౌరవించాలి.

మిగతాద్ది 2 లో

## బాగా పనిచేస్తున్న రాష్ట్రాలకు కేంద్రనిధుల్లో అన్యాయం: హరీశ్‌రావు

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 09

మంచి పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలకు కేంద్ర నిధుల్లో అన్యాయం జరుగుతోందని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 16వ ఆర్థిక సంఘం సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



2 లో

## పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు కీలక తీర్పు

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది.
4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. అప్పటిలోగా నిర్ణయం తీసుకోకపోతే సుమోటో కేసుగా విచారిస్తామని పేర్కొంది.

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 09

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.



2 లో

## 'ఫోన్ ట్యాపింగ్' భుజంగరావుపై మరో కేసు నమోదు

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 09

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ అదనపు ఎస్పీ భుజంగరావుపై మరో కేసు నమోదైంది. కూకట్‌పల్లిలోని ఓ భూమి వివాదంలో కలుగజేసుకున్నారని భుజంగరావుపై ఆరోపణలున్నాయి. కూకట్‌పల్లి ఏసీపీగా ఉన్నప్పుడు తమని బెదిరించారని ఆయనపై కొందరు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిసి ఫిర్యాదు చేశారు. సీపీ ఆదేశాలతో ఈవోడబ్ల్యూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపడతామని చెప్పారు.



2 లో

## భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు

- ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలు
- కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటన



2 లో

కబురు న్యూస్, న్యూఢిల్లీ సెప్టెంబర్ 09

కొన్నేళ్ల క్రితం కరోనా మహమ్మారితో వణికిన ప్రపంచాన్ని మంకీపాక్స్ అనే వైరస్ చుట్టుముడుతోంది. ఇప్పటికే ఆఫ్రికా, యూరోపియన్ దేశాల్లో వ్యాపించిన ఈ వైరస్‌కు సంబంధించి సోమవారం తొలి కేసు నమోదైనట్లు కేంద్రం ప్రకటించింది.

## తెలంగాణ కాంగ్రెస్ అసమర్థ పాలన సాగుతోంది

తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన సాగిస్తోందని రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు.

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 09



2 లో

తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన సాగిస్తోందని రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. సీఎం, మంత్రులు దిల్లీ పర్యటనలు చేస్తున్నారు తప్పితే.. ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం, మంత్రులు దిల్లీకి గులాములుగా మారారని ఎద్దేవా చేశారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి లేఖ..

### సహకరించాలని విజ్ఞప్తి



2 లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం అందించాలని లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి.. పదేళ్లుగా ఈ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో రైల్వే రంగం అభివృద్ధి మిషన్ మోడ్‌లో పూర్తవుతోందన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ తో పాటు లైన్ల ఎలక్ట్రిఫికేషన్ పనులు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయని లేఖలో వివరించారు.

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..

### మూడు కమిటీలకు చైర్మన్ల నియామకం



2 లో

అసెంబ్లీలో మూడు కమిటీలను నియమించారు. అందుకు సంబంధించిన బులెటెన్ ను సోమవారం అసెంబ్లీ సెక్రటరీ నరసింహాచార్యులు విడుదల చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, అంచనాల కమిటీ, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీలను ప్రకటించారు. పీఏసీ కమిటీకి చైర్మన్‌గా ప్రతిపక్ష ఎమ్మెల్యేను నియమించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్‌గా అరికపూడి గాంధీ, సభ్యులుగా వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామారావు పవర్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు,

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం



## గమంతా దగా చేసినా

పెద్దగా ఏమీ మార్పు ఉండదు. తెల్లవారి టీకొట్టు దగ్గర పెద్దమనిషి ఎప్పటిలాగే న్యూస్‌పేపర్‌ని మడతపెట్టి చదువుతుంటాడు. పిల్లల్ని తీసుకెళ్లే స్కూల్‌బస్ వారిని గోలగోలగా మోసుకెళుతూ ఉంటుంది. సూర్యుడు ప్రసరింప చేస్తున్న ఎండ జామచెట్టుపై పడి కింద నీడను పరుస్తూ ఉంటుంది. చెరువులో నీళ్లు అదే నిమ్మళంతో ఉంటాయి. లీవులున్నా పెట్టలేని ఉద్యోగాల హాజరీకి అందరూ తయారవుతూ ఉంటారు.వారికై వంటగదుల్లో సాగే ఇల్లాళ్ల హడావిడి ఏమీ మారదు. ఢిల్లీలో తెల్లవారుతుంది. ముంబైలో తెల్లవారుతుంది. పాలకులు పట్టు పరుపుల మీద నుంచి లేచి పనుల్లో పడతారు. సకల మానవ జీవన వ్యాపారాలకు చీమైనా కుట్టదు. కబురు తెలిసిన కొందరు ఆత్మీయులు కూడా ‘తొందరగా టిఫెను పెట్టు. తినేసి వెళతాను’ అనే బయలుదేరుతారు. మీరు ఆత్మహత్య చేసుకుని మరణించారు. అది మీకూ మీ ఇంటికీ. మిగిలిన లోకానికి ఏంటట?ఆత్మహత్య చేసుకుని మరణించిన రైతుకు ఏ శిక్షా విధించలేక ‘పోయి నీ కుటుంబం ఎలా ఉందో చూసిరా’ అని పంపిస్తాడు దేవుడు – అదే శిక్షగా. చేసిన అప్పుకు ఎడ్లు జమ అయితే పొలంలో భార్యే ఎద్దులా కష్టపడుతూ ఉంటుంది. బడికెళ్లాల్సిన కూతురు తల్లికి సాయం చేస్తూ ‘మా… అందుకే నిన్ను నాన్న తిడతాండె. చూడు… పడిన చోట నాలుగైదు ఇత్తనాలు పడినాయి. లేనిచోట్ల లేనే లేవు. ఇట్లేనా ఇత్తనమేసేది’ అని తండ్రిని తలుచుకుంటూ ఆరిందాలా గద్దిస్తూ ఉంటుంది. భర్త గుర్తొచ్చిన తల్లి బొరుమని పొలంలో కూలబడుతుంది. గాలిరూపంలో ఉన్న రైతు అది చూసి ఎంత లబలబలాడినా ఏమొస్తుంది – ప్రాణమే వదులుకొని వచ్చేసినాక. బండి నారాయణ స్వామి కథ ‘రంకె’ ఇది.మొన్న హైదరాబాద్‌లో ఒక తండ్రి– చిన్న టీకొట్టు నడుపుకునే తండ్రి–స్కూలుకెళ్లకుండా హఠం చేస్తున్న పిల్లల్ని కొట్టి, ఎందుకు కొట్టానా అని తీవ్రమైన కలతతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇప్పుడా పిల్లలకు స్కూలుకు వెళ్లమని చెప్పే తండ్రి లేడు. స్కూల్ ఫీజు కట్టే తండ్రి లేడు. ఏ రాత్రో కొట్టు కట్టేసి ఇల్లు చేరి నిద్రపోతున్న పిల్లల్ని చూసి భార్యతో ‘నిద్రపోయారా పిల్లలూ’ అనడుగుతూ ప్రేమగా వారి తలను నిమిరే తండ్రి లేడు. ఖాళీ టీకొట్టు ఉంది. దాని ముందు ట్రాఫిక్కు ఏమెరగనట్టుగా ఉంది. ఇరుగు పొరుగు షాపులలో బేరాలు యథావిధిగా జరుగుతూనే ఉన్నాయి. అతడు లేడు. అతనికీ– ఇంటికీ.మృత్యువుకు మోహగుణం ఉంటుంది. ‘నా పరిష్వంగంలోకిరా విముక్తి సుఖం ఇస్తాను’ అని పిలుస్తూ ఉంటుంది. అందుకోసం అది సముద్రంలోని నీలి కెరటాలకు మరింత నీలిమ ఇస్తుంది. నది ప్రవాహానికి మరింత చిక్కదనం ఇస్తుంది. దూకే వరకు బావినీళ్లను మెరుపు అద్దంలా మారుస్తుంది. పురుగుల మందుకు ఎంత రుచి ఇస్తుందో. ధగధగమని మండే మంటకు మంచుకంటే చల్లనైన గుణం ఉంటుందనే ప్రలోభం కలిగిస్తుంది. ఒక్క మృత్యువు. వేయి ఆకర్షణలు. కాని జీవితానికి వేయిన్నొక్కటి. ఆ ఒక్కటికై బతకాలి.‘మృత్యువా… నీవొక అందమైన కవితా పంక్తివి. నిను కలుస్తాననే వాగ్దానాన్ని మరువను’ అంటాడు ‘ఆనంద్’ సినిమాలో రాజేష్ ఖన్నా. జీవితం అంటే ఏమిటి? చనిపోవడానికి ముందు దొరికే కాసింత సమయం. కేన్సర్ డయాగ్నసిస్ అయ్యి రెండు మూడు నెలల్లో పోతానని తెలిశాక ఆనంద్ ప్రతి నిమిషం జీవించడానికి ఉబలాటపడతాడు. తెలిసినవారినీ తెలియనివారినీ తన అభిమానంలో ముంచెత్తుతాడు. బతికేది కాసిన్ని రోజులే అయినా గాఢంగా ఎన్నటికీ మరువనంతగా ముద్రలేసి వెళతాడు. చావు ఎప్పుడో తెలిసిన అతడే, జబ్బు మనిషి అతడే అలా బతికితే ఇవాళ్టికి అంతా బాగున్న మనం ఎలా బతకాలి? అవునండీ. భార్యాభర్తల మధ్య కీచులాటలు వస్తాయి. డబ్బుల కటాకటీ ఉంటుంది. బాస్ నరకం చూపుతుంటాడు. స్నేహితులు ద్రోహం చేస్తారు. బంధువులు వంచిస్తారు. సొంత తోబుట్టువులు ఊహించని నొప్పి కలిగిస్తారు. అనారోగ్యాలు ఉంటాయి. పంటల్లో నష్టం వస్తుంది. అయితే? చనిపోవడమేనా? ఇవాళ్టిని ఇవాళ్టితో ముగించడమేనా? ఎవరు ఇచ్చారు ఈ హక్కు? ఎవరి ఆమోదంతో తీసుకున్నారు ఈ నిర్ణయం? ‘ఆత్మహత్య మహాపాతకం’ అంది హిందూ ధర్మం. ‘ఏ ఆయుధంతో ఆత్మహత్య చేసుకున్నాడో అదే ఆయుధంతో పైన దండింపబడతాడు’ అంది ఇస్లాం ధర్మం. బతికి ఉండగా బతకడానికి చేసిన అన్ని తప్పొప్పులకైనా కన్సిడరేషన్ ఉందిగాని ఆత్మహత్య చేసుకుంటే నేరుగా నరకానికే. చచ్చాక సుఖపడదామనుకునే వారికి పైన ఎన్ని చచ్చే చావులు ఉన్నాయో ఏం తెలుసు? దాని బదులు బతకొచ్చుగా హాయిగా? ఏమిటి… పరువు పోయిందా… చచ్చిపోతారా? మన పరువును ఎంచేంత పరువు ఈ సమాజానికి ఉందంటారా ఇప్పుడు?‘మనసు కాస్త కలత పడితే మందు ఇమ్మని మరణాన్ని అడగకు’ అన్నాడు సిరివెన్నెల. సెప్టెంబర్ 10 – ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం. అసలు ఈ పేరే సరి కాదు. దీనిని ‘ప్రపంచ జీవన కాంక్షా దినోత్సవం’ అని మార్చాలి. జీవనకాంక్ష… ఇదే కావాల్సింది. ఎవరూ కష్టాలకు మినహాయింపు కాదు. ఎవరినీ సవాళ్లు ఒదిలిపెట్టవు. ఉక్కిరిబిక్కిరి అయ్యే క్షణాల వాయిదాలవారీ పంపకమే జీవితం. ఇది అందరికీ తెలుసు. అందుకే అర్ధంతరంగా మరణించిన వారికి గౌరవం లేదు. ‘ఏం.. మేం బతకట్లేదా.. చచ్చేం సాధించాలి గనక’ అనుకుంటారు. అందుకే ఓడినా సరే బతికి తీరాలి. సినారె అంటాడు – ‘జగమంతా దగా చేసినా చివురంత ఆశను చూడు… గోరంత దీపం కొండంత వెలుగు… చివురంత ఆశ జగమంత వెలుగు’. ఏం మహాశయా… బతికేద్దామా? బతుకుదాం లేద్దూ!

## భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు

మొదటిపేజీ తరువాయి
ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలను గుర్తించినట్లు పేర్కొంది. అతడిని పాజిటివ్‌గా నిర్ధారించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. పరీక్ష ఫలితాల్లో రోగిలో వెస్ట్ ఆఫ్రికన్ క్లాడ్ 2 ఓ÷ఔనీలీ వైరస్ ఉన్నట్లు గుర్తించామని చెప్పింది. అయితే ఈ ఏడాది మంకీ పాక్స్ సంబంధించి భారత్‌లో ఒక్క కేసు మాత్రమే నమోదైందని.. తొలిసారి దేశంలో 2022లో 30కిపైగా కేసులు వెలుగు చూశాయని అధికారులు తెలిపారు. ఈ కేసు.. 2022లో నమోదైన 30 కేసుల మాదిరిగానే అంత ప్రమాదకారి కాదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. పూనీలీ క్లాడ్ 1 ఆరోగ్య అత్యవసర స్థితికి సంబంధించిన వైరస్ కాదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివరించింది. అయితే ఇది సోకిన వ్యక్తి ఓ÷ఔనీలీ తీవ్రతను ఎదుర్కొంటున్న దేశం నుంచి ఇటీవల ప్రయాణించిన ఓ యువకుడని తెలిసింది. ప్రస్తుతం అతడిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం రోగి పరిస్థితి నిలకడగా ఉందని.. ఆరోగ్య సమస్యలేవీ లేవని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో వివరించింది. ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తున్న ఎంపాక్స్ వ్యాధిపై కేంద్రం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. అనుమానిత వ్యక్తులందరికీ స్క్రీనింగ్, టెస్టింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్ చేయాలని సూచించింది. అనుమానిత, ధ్రువీకరించిన వ్యాధిగ్రస్థులకు చికిత్స చేయడానికి ఐసోలేషన్ కేంద్రాలను సిద్ధం చేయడానికి ఆసుపత్రులను గుర్తించాలని రాష్ట్రాలను కోరింది. అలాగే.. ప్రతిరోజూ ప్రజారోగ్య సంసిద్ధతపై సీనియర్ అధికారులతో సమీక్షించాలని కేంద్రం ఆదేశించింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం.. జనవరి 2022, ఆగస్టు 2024 మధ్య 120 దేశాల్లో ఓ÷ఔనీలీ కేసులు వెలుగు చూశాయి. దాదాపు లక్షకుపైగా కేసులు నమోదుకాగా.. 220 మరణాలు సంభవించాయి.

## హైకోర్టు తీర్పు..

## పది స్థానాల్లో ఉప ఎన్నిక ఖాయం

మొదటిపేజీ తరువాయి
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిరాయించిన పది నియోజక వర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. దానం నాగేందర్‌ను హైదరాబాద్ రోడ్లపై మేమే ఉరికిస్తాం.రేవంత్ రెడ్డి అవినీతి సొమ్ముతో పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తలా పది కోట్లు ఇచ్చి కొన్నారు. అన్ని వ్యవస్థలు పరస్పరం సహకరించుకుని పని చేయాలి. హైకోర్టు చెప్పింది శాసన సభాపతి పాటించాలని కామెంట్స్ చేశారు.

### హైకోర్టు తీర్పు చారిత్రాత్మకం..

మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ..‘హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ సాధించిన తొలి విజయం. మళ్ళీ కోర్టు జోక్యం చేసుకోకముందే అసెంబ్లీ స్పీకర్ పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి. స్పీకర్ స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలి. సీఎం ఆయనపై ఎలాంటి ఒత్తిడి తేవొద్దు. కాంగ్రెస్ ఫిరాయింపులపై ద్వంద్వ ప్రమాణాలు వీడాలి. స్పీకర్ అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాలి. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షించాలి. హైకోర్టు తీర్పు చారిత్రాత్మకమైంది. అన్ని అసెంబ్లీలకు ఈ తీర్పు ప్రామాణికం కానుంది. సీఎం రేవంత్ తీరుతో రాష్ట్రం నుంచి పెట్టుబడులు తరలి వెళ్తున్నాయి’ అంటూ కామెంట్స్ చేశారు.

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..

మొదటిపేజీ తరువాయి
టి. జీవన్ రెడ్డి, భానుప్రసాద్ రావు, ఎల్.రమణ, సత్యవతి రాథోడ్ ను నియమించారు.అంచనాల కమిటీ చైర్ పర్సన్‌గా ఉత్తమ్ పద్మావతిరెడ్డి, సభ్యులుగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, సీహెచ్ విజయరమణారావు, కోరం కనకయ్య, రాందాసు మాలోతు, మామిడాల యశస్విని, పి. రాకేష్ రెడ్డి, ఎంఎస్ ప్రభాకర్ రావు, సుంకరి రాజు, టి. రవీందర్ రావు, వి. యాదవరెడ్డిని నియమించారు. అదే విధంగా పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్‌గా వీర్లపల్లి శంకర్, సభ్యులుగా పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, పట్లోళ్ల సంజీవరెడ్డి, తోట లక్ష్మీకాంతారావు, కౌసర్ మోహినోద్దీన్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శేరి శుభాష్ రెడ్డి, తోట మధుసూదన్, మీరజ్ రియాజుల్ హాసన్ ఎఫెండీలను నియమిస్తూ స్పీకర్ బులెటెన్ విడుదల చేశారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి లేఖ..

మొదటిపేజీ తరువాయి
ఇందులో భాగంగానే.. నగరంలో ఉన్న సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని.. నగర శివార్లలోని చర్లపల్లిలో రూ.415 కోట్లతో కొత్త రైల్వే టర్మినల్ నిర్మాణం వేగవంతంగా పూర్తవుతోందన్నారు. హైదరాబాద్‌కు సంబంధించిన ప్యాసింజర్, గూడ్స్ రైళ్ల రాకపోకలకు చర్లపల్లి రైల్వే టర్మినల్ కేంద్రం కానుందన్నారు. దక్షిణమధ్య రైల్వే కేంద్రమైన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను రూ.715 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయిలో తీర్చిదిద్దుతున్న విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే ఏడాది చివరి నాటికల్లా అత్యాధునిక వసతులతో ప్రజలకు ఈ రైల్వే స్టేషన్‌ను అంకితం చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. అయితే రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులు వచ్చి, పోయే మార్గాలు చాలా ఇరుకుగా ఉన్నాయని గుర్తు చేశారు. రేతిఫైల్ బస్ స్టేషన్, ఆల్ఫా హోటల్ మధ్యనున్న రోడ్డు ఇరుకుగా ఉన్న కారణంగా.. రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో చొరవచూపాలని ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేపడుతున్న చర్యలకు ఈ సహకారం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు కీలక తీర్పు

మొదటిపేజీ తరువాయి
పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. భారాస, భాజపా నేతలు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ మారిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై వేటు వేయాలని భారాస నేతలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానందగౌడ్ పిటిషన్ వేశారు. దానంపై అనర్హత వేటు వేయాలని భాజపా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. వీటన్నింటిని కలిపి హైకోర్టు విచారించగా.. సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను స్పీకర్ పట్టించుకోవడం లేదంటూ పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది.

## తెలంగాణ కాంగ్రెస్ అసమర్థ పాలన సాగుతోంది

మొదటిపేజీ తరువాయి
“ప్రజావైద్యం పూర్తిగా పడకేసింది, పేదలు చదువుకునే గురుకులాలను నిర్వీర్యం చేశారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు హైడ్రాను తెరపైకి తెచ్చారు. చట్టం చేయకుండా జీవో ద్వారానే హైడ్రాను నడుపుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం పెట్టి బస్సుల సంఖ్యను తగ్గించారు. రైతుబంధు రాక, రుణమాఫీకాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ 9 నెలల పాలనలో 400 మందికిపైగా రైతులు చనిపోయారు. రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ చేసిన మోసానికి సురేందర్‌రెడ్డి ఆత్మహత్యే తార్కాణం. ఫసల్ బీమా అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది.. కానీ ఇప్పటి వరకు దాని ఊసే ఎత్తట్లేదు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆందోళన బాట పడితే ప్రభుత్వం పట్టించుకోలేదు

### హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం..

ఎమ్మెల్యేల పార్టీమార్పుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలో చేరి మంత్రి అవుతున్నారు. భారాస తరహాలోనే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోంది. ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై స్పీకర్ నిర్ణయం తీసుకోకుంటే కోర్టు నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా విలువలతో కూడిన రాజకీయాలను కోరుకుంటోంది”అని లక్ష్మణ్ అన్నారు.

## బాగా పనిచేస్తున్న రాష్ట్రాలకు కేంద్రనిధుల్లో అన్యాయం: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి
బాగున్న రాష్ట్రానికి నిధులు తక్కువ ఇస్తామనటం అన్యాయమని, బాగా పనిచేస్తున్న రాష్ట్రాన్ని ప్రోత్సహించేలా విధానాలు ఉండాలని, వాటి గొంతు నొక్కవద్దని ఆర్థిక సంఘాన్ని కోరినట్లు చెప్పారు. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవన్నారు. “ఇంటింటికి నీరు కోసం కేంద్రం హర్ ఘర్ జల్ పథకాన్ని తీసుకొచ్చింది. కానీ, దాన్ని రాష్ట్రంలో మిషన్ భగీరథ రూపంలో గతంలోనే అమలు చేశాం. మిషన్ భగీరథ పథకానికి నిధులు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పినా నిధులు ఇవ్వలేదు. 15వ ఆర్థిక సంఘం సూచనల్లో ఒక్కదాన్ని కూడా కేంద్రం పాటించలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షపూరితంగా వ్యవహరిస్తోంది”అని విమర్శించారు.

## రూ. 30 కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నట్టు ప్రకటన

మొదటిపేజీ తరువాయి
తాను డిప్యూటీ సీఎం వెళ్లి ప్రధానిని, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను రిక్వెస్ట్ చేసి ఐఐహెచ్టీని మంజూరు చేయించామని వివరించారు. చాలా మంది విద్యార్థులు డిగ్రీ సర్టిఫికేట్లు తీసుకొని బయటికి వస్తున్నా.. సాంకేతిక నైపుణ్యం లేక పోవడం వల్ల ఉపాధి అవకాశాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేనేతల విషయంలో ప్రచార ఆర్భాటం తప్ప చేసిందేమీ లేదని అన్నారు. సినీ తళు కు బెళుకులతో ఆర్భాటం చేసినా చేనేత కార్మికుల జీవితాల్లో మార్పులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సంఘాలను వీలైనంత త్వరగా నిర్వహించాలని అధికారులను ఈ వేదిక నుంచే ఆదేశిస్తున్నట్టు సీఎం తెలిపారు. ప్రజా ప్రభుత్వం కులవృత్తులకు సముచిత గౌరవం ఇస్తుందని అన్నారు.. రైతన్న అన్నం పెడితే… నేతన్న ఆత్మగౌరవం ఇస్తారని సీఎం అన్నారు. రైతన్న ఎంత ముఖ్యమో.. నేతన్న కూడా అంతే ముఖ్యమని, నేతన్నల సమస్యలు పరిష్కరించేందుకు మీకు అందుబాటులో ఉంటానని సీఎం చెప్పారు.

## బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం.. మూడు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు

తెలంగాణలో రాగల మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతుందని, ఒడిశా పూరీకి తూర్పు ఆగ్నేయ దిశలో 50 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని వాతావరణ కేంద్రం పేర్కొంది. వాయువ్య దిశగా పయనించి.. రాబోయే మూడుగంటల్లో ఒడిశా తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఒడిశా మీదుగా వెళ్తూ అదే తీవ్రతను కొనసాగిస్తూ సోమవారం అర్ధరాత్రి వరకు వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పింది. రాబోయే 24 గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉందని అంచనా వేసింది.ఈ క్రమంలో మరో మూడు రోజుల పాటు ( సెప్టెంబర్ 10 నుంచి) కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది.

## సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఎంపికైన అభ్యర్థులు



కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 9

బాన్సువాడ సబ్ డివిజన్ పరిధిలో ఇటీవల రేషన్ దుకాణాల డీలర్ల రాత పరీక్షలు ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులు తమకు రేషన్ దుకాణాలను కేటాయించాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ కిరణ్మయిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ లో మొత్తం 28 రేషన్ దుకాణాలకు రాత పరీక్ష,ఇంటర్వ్యూకు 28 మంది ఎంపికై ధ్రువ పత్రాల పరిశీలన కూడా పూర్తయిందని నియామక ఉత్తర్వులు జారీ చేసి దుకాణాలను కేటాయించాలన్నారు

ఈ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు

## మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదానం...



కబురు న్యూస్, బోధన్ సెప్టెంబర్ 09..

భారతీయ జనతా పార్టీ బోధన్ నియోజకవర్గ ఇంచార్జి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను బోధన్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గల రక్త నిల్వ కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ వేడుకలలో బీజేపీ జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వీనర్ కూరేళ్ళ శ్రీధర్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వినోద్, నాయకులు గోపి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన బావులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ పద్మావతి...





కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్09..

బోధన్ పట్టణంలో వినాయకులు నిమజ్జనం చేసే బావులను మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం బోధన్ పట్టణంలోని వినాయకులను నిమజ్జనం చేసే శక్కర్ నగర్ లోని బావి, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న బావి, పసుపు వాగు లను మున్సిపల్ అధికారులతో కలిసి చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పదకొండు రోజుల పాటు గణపయ్య కు ఘనంగా పూజలు చేపట్టి నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నిమజ్జనం రోజు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా వినాయకుల బావుల వద్ద నిమజ్జనానికి అన్ని వసతులతో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. వినాయక మండపాల నిర్వాహకులు మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు పరికరాలకు దూరంగా ఉండాలని, భక్తి శ్రద్ధలతో సంతోషంగా వినాయక నిమాజ్జనం జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆమె పట్టణ ప్రజలకు సూచించారు. మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, ఇమ్రాన్, అశోక్, అధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే.. పాత్ర ఏనలేనిది.. కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్







కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 9

విద్యార్థుల జీవితాలను ఉత్తమంగా తీర్చిదిద్దడమే కాకుండా సమాజంలో పోషిస్తున్న ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘంలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసమే అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని, నియోజకవర్గ సంక్షేమ విషయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పనిచేస్తున్నమన్నారు. ప్రతి మంచి జీవితంలో గురువుకు ప్రత్యేక స్థానం ఉంటుందని గురువు నేర్పిన విద్య సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేయడంలో గురువుల పాత్ర ఎనలేనిదన్నారు. గురుపూజోత్సవం రోజున గురువులను పూజించడం మనందరి బాధ్యత అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలను బాగు చేయించారన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమవంతు పాత్ర పోషించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి విద్యార్థులను ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్ , అంజి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా,సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి ఎజాస్, మోహన్ నాయక్,అలీమొద్దీన్ బాబా, నర్సింలు, హకీమ్, రఫీక్ ,మోతిలాల్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కుషాల్, మంద ప్రవీణ్, నారాయణరెడ్డి, నర్సన్నచారి, దుర్గం శ్యామల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో కనిపించే దేవుడు గురువు.... మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి





కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 9

సమాజంలో విద్యార్థులకు మంచి బోధన అందిస్తూ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే కనిపించే దేవుడు గురువని మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గురుపూజ మహోత్సవానికి మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజయంలో గురువు కృషి ఉంటుందని, గురువులు చెప్పిన బాటలో నడిచిన విద్యార్థులు సమాజంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలు విజయాలు సాధిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ బీర్కుర్,నసురుల్లాబాద్ మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను




ఆయన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, నాయకులు అంజిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పిట్ల శ్రీధర్, ఎజాస్, నారాయణరెడ్డి, బాబా, హకీమ్,ఉపాధ్యాయ సంఘాల నాయకులు కుషాల్, మంద ప్రవీణ్, దాసరి రవీందర్, నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొడవ గా గళమెత్తిన కాళోజీ

కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,సెప్టెంబర్ 09 :

హైదరాబాద్ సంస్థాన విమోచన కోసం ఉద్యమం నడిపిన కాళోజీ నారాయణ రావు ప్రజాజీవితం ఆదర్శనీయమని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ అన్నారు. కాళోజీ110 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కవితలు, కథలు రచించి ప్రజా ఉదయమానికి పూనాదులు వేశారని కొనియాడారు. నిజామ్ ప్రజా వ్యతిరేక పాలనకు నాటి ఉద్యమ నాయకులతో పోరుబాట నిర్మించారని తెలిపారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో కలిసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గా ఏర్పడిన నేపథ్యంలో ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ భాషకు,సంస్కృతి కి,వనరులకు జరుగుతున్న నష్టం చూసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గళమెత్తిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. ఈ



కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, ఆశా నారాయణ, పిల్లి శ్రీకాంత్, శ్రీనివాస్,సుజీత్, విజయ్ సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మహత్యలే శరణ్యం కాదు






**- ఎన్సిడి డాక్టర్ రవితేజ,డి.ఎం.ఓ డాక్టర్ తుకారాం రాథోడ్, డి.హెచ్.ఈ.వైద్య అధికారిని సులోచన...**

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,సెప్టెంబర్ 09 : విద్యార్థినులు, యువతులు చిన్న చిన్న సమస్యలకు పరిష్కారమే లేదన్నట్టుగా, మానసిక ఆందోళనకు గరై ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని డాక్టర్ రవితేజ అన్నారు. సోమవారం ప్రపంచ అత్మహత్య నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ ఆదేశం మేరకు నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ, డి.ఎం.ఓ.డాక్టర్ తుకారాం రాథోడ్, డి.హెచ్.ఓ. అధికారిని శ్రీమతి స్వామి సులోచన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఫయిముద్దీన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవితేజ మాట్లాడుతూ,విద్యార్థిని ఈ విద్యార్థులు యువతులు మానసిక సమస్యలకు పరిష్కారం ఉంటుందని ఎవరు కూడా ఒత్తిళ్లకు లోనై తమ నిండు జీవితాలను బలి చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మానసిక వొత్తిల్లను తగ్గించుకోవడానికి, జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవడానికి మార్గాలను సూచించారు. రోజువారి కార్యక్రమాలు, కళాశాలలో పరీక్షల కు సిద్ధం కావడం, చదివినది గుర్తు లేకపోవడం, ఎవరైనా అవమానకరంగా గేలిచేసిన ఆత్మహత్యమే శరణ్యం అని భావించడం సరికాదని అన్నారు. తమ భవిశ్యత్ ను తీర్చిదిద్దుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉంటాయని దీనికి ప్రభుత్వం కూడా వైద్య శాఖ సహకరిస్తుందని అన్నారు. యోగ, ధ్యానం తో మానసికంగా ఒత్తిళ్లను, ఎలాంటి ఇబ్బందులనైనా జయించవచ్చు అని అన్నారు. మానసిక ఇబ్బందులకు గురై ఏమి చేయాలోతోచని వారు 14416 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించవచ్చని తెలియజేశారు.డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ,విద్యార్థిని విద్యార్థులు తమ ఆహారపు అలవాట్లను సక్రమంగా అలవర్చుకోవాలని రోడ్డుపై తయారు చేసే జంక్ ఫుడ్ లను అలాగే ఇతర నూనెలలో వేయించిన, ఎక్కువ రోజులు నిలువ ఉంచిన ఆహార పదార్థాలను తినకూడదని సూచించారు. పండ్లు కూరగాయలు, వేడి పదార్థాలను మాత్రమే భుజించి తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని సూచించారు.డి.హెచ్.ఈ.అధికారిని శ్రీమతి స్వామి సులోచన మాట్లాడుతూ, విద్యార్థిని,విద్యార్థులు, యువతులు తమ స్వీయ రక్షణకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. నేటి విద్యార్థినులు, యువతులు, మహిళలు సెల్ ఫోన్,సామాజిక మాధ్యమాలు ఇతర ప్రలోభాలకు గురై నష్టపోతున్నారని, వాటిని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. తమ జీవితాలతో చెలగాటమాడే వారిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తరపున ఎన్నో వ్యవస్థలు పనిచేస్తున్నాయని అందులో భాగంగా ఆరోగ్యశాఖ, వైద్య విద్య శాఖ తమ వంతు కృషి చేస్తున్నాయని అన్నారు.

జ్ఞాపక శక్తిని పెంచుకునే మార్గాలను సూచించినారు. మరియు మానవ అక్రమ రవాణా, మంచి స్పర్శ, చెడు స్పర్శ, డ్రగ్ అబ్యూస్, బ్యాలెన్స్ డైట్, సురక్షిత డ్రింకింగ్ వాటర్, అనీమియా,బాలికల విద్యాభ్యాసం ప్రాముఖ్యత,ఆరోగ్యకరమైన అలవాట్లు, సీజనల్ వ్యాధులు తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు.కళాశాల స్థాయి విద్యార్థినులు తమ తమ తల్లిదండ్రుల సూచనలను, అధ్యాపకుల బోధనలను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థునులతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు...



కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్09..
బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పద్మశ్రీ విభూషణ్ అవార్డు గ్రహీత కాళోజి నారాయణ రావు జయంతి పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలకు అసిస్టెంట్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు మురళి, తెలుగు విభాగాధిపతి జయశీల లు హాజరై తెలంగాణ భాషాభివృద్ధికై చేపట్టవలసిన కార్యక్రమాలను, తెలుగు భాష గొప్పతనాన్ని, మాధుర్యాన్ని వివరించారు. కాళోజి నారాయణరావు జీవిత విశేషాలను తెలుగు భాష గొప్పతనంపై విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించినాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ వికాస్ ను కలిసిన చైర్ పర్సన్ పద్మ...



కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్09..
బోధన్ డివిజన్ సబ్ కలెక్టర్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఐఏఎస్ ను బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్ లు ఉన్నారు.

# కార్యకర్తలు సభ్యత్వ నమోదును యజ్ఞంగా నిర్వహించాలి.. ఎంపీ నగేష్




**- సభ్యత్వ నమోదును ప్రారంభించిన జిల్లా అధ్యక్షురాలు అరుణతార**

కబురు న్యూస్ కామారెడ్డి సెప్టెంబర్ 9
జిల్లాలో సభ్యత్వ నమోదును గ్రామ గ్రామాన సభ్యత్వ నమోదు ప్రక్రియను పార్టీ కార్యకర్తలు యజ్ఞంగా నిర్వహించాలని అదిలాబాద్ ఎంపీ నగేష్ అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షురాలు అరుణాతార ప్రారంభించారు. ఈ సందర్భంగా అదిలాబాద్ ఎంపీ నగేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత ఉన్న ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని, ప్రతి కార్యకర్త తన భూత్ పరిధిలోని ప్రజలకు పార్టీ సభ్యత్వాన్ని చేయించే బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే జిల్లా సభ్యత నమోదు మొదటి స్థానం ఉండాలని, పార్టీ కార్యకర్తలు లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నగేష్ ను బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్



మాజీ ఎంపీ బీబీపాటిల్, బీజేపీ సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, రంజిత్ మోహన్, చిన్న రాజులు, రాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మ రెడ్డి, లింగారావ్ నాయకులు శ్రీకాంత్, భరత్, నరేందర్, ప్రవీణ్, సురేష్, అనిత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం...

కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్09..



లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, లయన్స్ క్లబ్ ఆప్ బోధన్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. సోమవారం గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో గ్రామ ప్రజలకు కంటి, షుగర్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ కుమ్మరి పోశెట్టి, రీజినల్ సెక్రటరీ లయన్ సూరాబత్తుని శ్రీనివాసరావు, లయన్ సూరాబత్తుని అంతోనీ మేరీ, లయన్ శైలజ, లయన్ హనుమంతరావు, లయన్ నిమ్మల సాయి, పంచాయతీ కార్యదర్శి రంజిత్, జూనియర్ అసిస్టెంట్ సాయిలు, మాజీ ఉప సర్పంచ్ రాధాకృష్ణ, లేళ్ల ఆరోగ్య రాజు, డిప్లమా ఆప్తమాలజిస్ట్ నేరెళ్ల సతీష్, కల్లేవార్ కృష్ణ, నవత సత్యనారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టిపీసీసీ అధ్యక్షున్ని కలిసిన పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి

**కార్యకర్తలతో కలిసి వెళ్లిన పార్టీ ఇంచార్జ్ ఏనుగు**

కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 9
బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం టిపీసీసీ అధ్యక్షుడిగా



నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన నివాసంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో మర్యాదపూర్వకంగా కలిసి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన బాన్సువాడలో పార్టీ పరిస్థితులపై పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రైతు సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు సోమశేఖర రావు, నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు, మాసాని శ్రీనివాస్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఉడుతల నారాగౌడ్, కిషోర్ యాదవ్, బాన్సువాడ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్,సొసైటీ చైర్మన్ దశరథ్, మేక వీర్రాజు,మాజీ ఎంపిటిసి శ్రావణి దేవేందర్ రెడ్డి,సురేందర్ గౌడ్, నాగరాజు గౌడ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి వేయించాలి... డాక్టర్ సంతోష్



కబురు న్యూస్ బిచ్కుంద సెప్టెంబర్ 9

మద్నూర్ మండలంలోని పశువులు, గొర్రెలు మేకల పెంపకం దారులు తమ పశువులకు ఎలాంటి అనారోగ్యాలు దరిచేరకుండా ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరికి వేయించుకోవాలని శుక్రవారం పశు సంవర్ధక అధికారి సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు మేకలకు ముందస్తుగా అంటూ వ్యాధులు ప్రబలకుండా ఈనెల 8వ తేదీ నుండి ఈనెల 20 వరకు పీపీఆర్ టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, గ్రామాల్లోని పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరి టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్, సీఐ లను కలిసిన పాఠశాల,కళాశాల అసోసియేషన్...



కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్09..

బోధన్ ప్రైవేట్ స్కూల్స్ అండ్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన వికాస్ మహతో ను, పట్టణ సీఐ వెంకట నారాయణ ను మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం వారి కార్యాలయంలో వారికి పూల మొక్కలు అందజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు హరికృష్ణ, రాజు, ప్రతినిధులు కిషోర్, చక్రవర్తి, యార్లగడ్డ శ్రీనివాస్, జయప్రకాష్, సురేష్, చౌడారెడ్డి, సంతోష్, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిపిఆర్ఓ



కబురు న్యూస్ కామారెడ్డి సెప్టెంబర్ 9

కామారెడ్డి నూతన డిపిఆర్ఓ గా భీమ్ కుమార్ సోమవారం తన కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. భీమ్ కుమార్ హైదరాబాదులోని సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ కార్యాలయంలో పనిచేసి బదిలీ ప్రక్రియలో భాగంగా కామారెడ్డి డిపిఆర్ఓ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది డి పి ఆర్ వో కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సివిల్ సప్లై మేనేజర్ గా రాజేందర్ ఉద్యోగ బాధ్యతల స్వీకరణ

కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 9



కామారెడ్డి పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గా రాజేందర్ మేడ్చల్ జిల్లా నుండి బదిలీపై వచ్చి సోమవారం తన కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను డిఎం రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ప్రజావాణికి 109 ఫిర్యాదులు





కబురు న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 09 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్ నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రజాభవన్ ప్రజావాణి 11వ తేదీకి వాయిదా

తెలంగాణ ప్రభుత్వం ప్రజల అర్జీలను స్వీకరించేందుకు ప్రతీ మంగళవారం, శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్, బేగంపేట, హైదరాబాద్ నందు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని బుధవారం (ఈ నెల 11వ తేదీ)కు వాయిదా వేసిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో తేదీ 10.09.2024, మంగళవారం రోజున 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ముఖ్యమైన సమావేశాలు నిర్వహిస్తున్న కారణంగా, మంగళవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తేదీ 11.09.2024 బుధవారానికి వాయిదా వేశారని అన్నారు.కావున, అర్జీదారులు ఈ మార్పును గమనించి, తేదీ 10.09.2024 మంగళవారంకు బదులుగా, తేదీ 11.09.2024 బుధవారం నాడు హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.

# టెక్సాస్ లో ప్రసంగించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

కబురు న్యూస్ జుక్కల్ సెప్టెంబర్ 9

లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో భాగంగా సోమవారం టెక్సాస్ యూనివర్సిటీ విద్యార్థులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డల్లాస్ లోని ప్రవాస భారతీయులతో ఆయన పలు అంశాలపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్



గాంధీతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,



తదితరులు పాల్గొన్నారు.

# రసమయి బహిరంగ చర్చకు సిద్ధమా...

- పదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా అక్రమ సంపాదన...
- ప్రభుత్వ భూముల్లో కార్పొరేట్ కోళ్ల ఫాములు...
- అన్ని ఆధారాలతో వస్తా చర్చకు...
- మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ....

కబురు న్యూస్ శంకరపట్నం సెప్టెంబర్ 9

మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత రసమయి బాలకిషన్ బహిరంగ చర్చకు సిద్ధమా అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాజీ ఎమ్మెల్యే రసమయికి సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడారు. కరీంనగర్ పట్టణంలో తను నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే వాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వక్రీకరించి మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నానని, మానకొండూర్ ఎమ్మెల్యేగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక రథసారధి చైర్మన్ గా రసమయి బాలకిషన్, మానకొండూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల్లో, పోలీస్ శాఖ లో పోలీస్ అధికారుల బదిలీల్లో లక్షలాది రూపాయలు తీసుకొని పోస్టింగులు ఇచ్చారని,



బెజ్జంకి మండలంలో ప్రభుత్వ భూమిలో కార్పొరేట్ కోళ్ల ఫామ్ లు నిర్మాణం, రైతులను బెదిరించి అక్రమ కేసులు పెట్టి తన వ్యవసాయ క్షేత్రానికి ఎస్సారెస్పీ నీటిని రైతుల పొలాల నుండి తీసుకెళ్లావు, నేను నా జాతి నాతో శాసనసభ్యుడు కావడంతో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను పోలీసు అధికారులు కించపరచడంతో తన జాతి బిడ్డకు అండగా నిలిచానని అందుకు నేను మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ ప్రెస్ మీట్ పెట్టడం సరికాదన్నారు. రసమయి బాలకిషన్ నీవు పదేండ్ల కాలంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దళిత జాతికి ఏం చేశావో, మానకొండూరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు తెలుసునని, నీవు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా అగ్రకులాల కొమ్ముకాసి కోట్లాది రూపాయలను అక్రమంగా సంపాదించుకున్న రసమయి బాలకిషన్, అధికారం పోవడంతోటి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. రసమయి బాలకిషన్ గజ్జ కట్టి గంతేసి రసమయికి గతంలో ఆస్తులు ఎంత, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అక్రమంగా సంపాదించిన వేల కోట్ల ఆస్తులు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పూర్తి చిట్టా, తన వద్ద ఉందని పూర్తి ఆధారాలతో తను ఎక్కడికి రమ్మన్న బహిరంగ చర్చకు వస్తానని, ప్లేస్ తేదీ రసమయి బాలకిషన్ నిర్ణయించుకోవాలని ఎమ్మెల్యే సత్యనారాయణ సవాల్ విసిరారు. అగ్రకులాలకు కొమ్ముకాస్తూ వారి చేతిలో కీలుబొమ్మగా మారి, నియోజకవర్గంలో చేతికి అంది వచ్చిన దళిత బంధు పథకాన్ని అర్హులైన దళితులకు అందజేయకుండా సుమారు 400 కోట్ల రూపాయలను దళితులకు చెందకుండా నువ్వు నిరంకుశంగా వ్యవహరించి నేను నా జాతికి అండగా ఉంటే నాపై తప్పుడు ప్రచారమాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా తన మాటలను వక్రీకరించడం మానుకోవాలని హితవు పలికారు లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని రసమైన హెచ్చరించారు.

# జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన రైతులు

కబురు న్యూస్ ప్రతినిధి జమ్మికుంట సెప్టెంబర్ 9

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో మేము పట్టాలు కలిగి ఉన్నటువంటి వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 607, 608, 609, 610, 614, 615 ఈ నంబర్లో కాశ్ర ,భూ రికార్డుల కాలం నుండి పట్టాలు కలిగి ఉన్నాం , ఐతే మా పట్టా భూముల కింద ఉన్నటువంటి సర్వే ( 606 ) 2 - 21 కేవలం రెండు ఎకరాల ఇరవై ఒక గుంట మాత్రమే శిఖం భూమి ఉంది అయితే ఈ మధ్య కాలంలో 2 - 21 గుంటలు శిఖం భూమిని పెద్ద చెరువు అని, ఇందులో 100 ఎకరాలు శిఖం ఉందని ఇది కబ్జాకు గురైందని మీకు తప్పుడు సమాచారం ఇచ్చి ఇటు రైతులను, అటు ప్రజలను ఇబ్బందుదులకు గురిచేస్తున్నా అధికార పార్టీ మండల ప్రధానకార్యదర్శి, మ్యాకామల్ల అశోక్,అసలు పెద్ద చెరువు సర్వే నం 575



( 35-28 ) ముప్పై ఐదు ఎకరాల ఇరవై ఎనిమిది గుంటలు పెద్ద చెరువు శిఖం గా ఉంది ఇది గత 30 - 35 సంవత్సరలుగా గండిపడి శిథిలవస్తులో ఉంది దినికి ఒక తూము, మత్తటి కలిగి ఉంది అసలు ఈ చెరువును వదిలిపెట్టి మేము వ్యవసాయం చేసుకునేటటువంటి పట్టా భూములను పెద్ద చేరువుగా తప్పుడు ఆరోపణలు చేస్తూ ఇటు అధికారులను అటు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు ఈ విషయంలో గతంలో రైతులందరం ఎం , ఆర్ , ఓ , - ఆర్ , డి , ఓ , ు కలెక్టర్ మరియు ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇవ్వగా అధికారులు వచ్చి ఒకటికి రెండు సార్లు సర్వే నిర్వహించి అసలు పెద్ద సర్వే నం 575 లో ( 35 - 28 ) పెద్ద చెరువు గా గుర్తుచించం జరిగింది వీటికి సంబంధించిన ఆధారాలు, పేపర్స్ మ్యాప్ (ఆర్ టీ ఐ యాక్ట్ ) తో సహా మా రైతుల దగ్గర ఉన్నాయి వీటిని తహసిల్దార్ కి సమర్పించడం జరిగింది ఈ తప్పుడు ఆరోపణలు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోగలరని మా యొక్క రైతుల డిమాండ్ ఇట్లు : ఇబ్బందులకు గురవుతున్న రైతులు : 1 బండి వినయ్, 2 బండి భిక్షపతి, 3 పైతరి రవి, 4 పైతరి శ్రీధర్, 5 గురుకుంట్ల రాజయ్య ,6 దసరపు మల్లయ్య తదితరులు

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని కలిసిన నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ కమిటీ సభ్యులు



కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి.

ఈరోజు శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ ఛైర్మెన్ మరియు సభ్యులు శేరిలింగంపల్లి గౌరవ కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి మార్కెట్ అభివృద్ధికి చేపట్టవలసిన పలు పనులను కార్పొరేటర్ కి వివరించగా వారు సానుకూలంగా స్పందించి మార్కెట్ అభివృద్ధికి సాయి శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, ట్రెజరర్ శ్రీనివాస్, పాండు, సాయి, మొయిన్, సల్మాన్, మల్లేష్, సాయి, లాల, చిన్న, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏం ఆర్ ఆర్ కాలనీ పద్మావతి హొామ్స్ అపార్ట్మెంట్ లో వినాయక చవితి వేడుకలు

కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.

**కే ప్రదీప్ దంపతులు ఈరోజు గణపతి మహారాజ్ పూజ చేసినారు**



మేడ్చల్ జిల్లా మేడ్చల్ మున్సిపాలిటీలో ఎం ఆర్ ఆర్ కాలనీ పద్మావతి హోమ్స్ అపార్ట్మెంట్ లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అపార్ట్మెంట్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మేడ్చల్ వినాయక మండపం ఏర్పాటు చేసి గణనాథుడికి పూజలతో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. తొమ్మిది రోజులపాటు స్వామి వారికి విశేష పూజలు నిర్వహిస్తామని భజన కీర్తనలు భక్తి గీతాలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. ప్రదీప్ దంపతులు రెండవ రోజు పూజ చేసినారు. మరియు పద్మావతి హోమ్స్ అపార్ట్మెంట్ కుటుంబ సభ్యులుఅందరు వినాయక పూజలో పాల్గొన్నారు కె. ప్రదీప్ వారి కుటుంబ సభ్యులు పిల్లుట్ల స్వామి వారి కుటుంబ సభ్యులు. గోపు నాగరాజ్ దంపతులు నవీన్ కుమార్ వారి కుటుంబ సభ్యులు పృథ్వి వారి కుటుంబ సభ్యులు సంతోష్ వారి కుటుంబ సభ్యులు విజయబాబు దంపతులు బిజెయ రావు దంపతులు తదితరులు పాల్గొన్నారు

## ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కే ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి..

**- రెడ్డి జేఏసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి...**

కబురు న్యూస్, శంకరపట్నం సెప్టెంబర్ 9



ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉటుకూరి నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని రెడ్డి జేఏసీ విద్యార్థి విభాగం కర్రే శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అతను ప్రముఖ విద్యావేత్త అని జిల్లాలలో అన్ని వర్గాల వారితో, రాజకీయ నాయకులతో, తల్లిదండ్రులతో, పూర్వపు విద్యార్థులతో, అందులో పని చేసే ఉపాధ్యాయులతో మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఏ ప్రభుత్వమైనా పటిష్టంగా ఉండాలంటే విద్య వైద్యం సామాన్యులకు అందుబాటులో ఉండాలనిఅతను అన్నారు. నరేందర్ రెడ్డి కి విద్యా వ్యవస్థ పై పూర్తిగా అవగాహన ఉంది కాబట్టి, కష్టకాలంలో కూడా పార్టీ కోసం పని చేశారని, కాంగ్రెస్ పార్టీ నరేందర్ రెడ్డి కి టికెట్ ఇస్తే పార్టీలకు అతీతంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని, నరేందర్ రెడ్డి కి టికెట్ కేటాయిస్తే యువత కూడా ఉత్సాహంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ముందస్తుగా టిక్కెట్టు కన్ఫర్మ్ అయినట్టుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రెడ్డి యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాలోజీ జయంతి వేడుకలు...

కబురు న్యూస్, శంకరపట్నం సెప్టెంబర్ 9



కాళోజి జయంతి వేడుకలు పురస్కరించుకొని సోమవారం ఘనంగా కాలోజీకి నివాళి అర్పించారు. కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాలోజీ జయంతి వేడుకలను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి తెలుగు ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మిని శాలువాతో సన్మానించి సత్కారం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కంకణాల నీరజ మాట్లాడారు కాలోజీ తెలుగు భాష వ్యాసపట్ల గల అభిమానాన్ని సేవా రచనలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూములు లాక్కుంటే తిరుగుబాటు తప్పదు

**దంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలి**
**లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**

కబురు న్యూస్, ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 9

ప్రభుత్వం నివేశన స్థలాలు కేటాయించి, తిరిగి అదే స్థలం డంపింగ్ యార్డ్కు కేటాయించడం సరికాదని వెంటనే డంపింగ్ యార్డ్ ను ఎత్తివేసి లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని లేదంటే ఈ ప్రభుత్వానికి పేదల తిరుగుబాటు తప్పదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.

సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున వర్షంలో సైతం ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ 2006-07 సంవత్సరంలో నాటి,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 275, 277, 278లో 370 మంది లబ్ధిదారులకు నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేశారన్నారు. పట్టాలు పంపిణీ చేసి కనీస సౌకర్యాలు కల్పించడంలో నాటి పాలకులు పూర్తిగా విఫలమైనారన్నారు. అనేక వ్యయప్రయాసాలకు ఓర్చి, అప్పులు తెచ్చి కొంతమంది ఇల్లు నిర్మించుకొని సంవత్సరాలు తరబడి కనీస సౌకర్యాలు లేకున్నా నివాసం ఉన్నారని, అదే పేదలకు ఇచ్చిన స్థలంలో మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ కు కేటాయించామని రెవెన్యూ అధికారులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. పట్టాలు ఇచ్చిన రెవెన్యూ



అధికారులే ఇలా చేయడం దుర్మార్గమన్నారు.

370 మంది లబ్ధిదారులకు 80 గజాల చొప్పున నాటి, నేటి కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తించి నివేశస్థలాలు కేటాయించిందని, వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రజల ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీదేనన్నారు. సంవత్సరాల తరబడి లబ్ధిదారులు తమకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఎమ్మార్వో మొదలుకొని, కలెక్టర్, మంత్రుల చుట్టూ పలుమార్లు తిరిగి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోగా కేటాయించిన స్థలాన్ని డంపింగ్ యార్డ్కు కేటాయించామని చెప్పడం శోచనీయమన్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ ని ఎత్తివేసి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు నిధులు మంజూరు చేసి కేటాయించిన స్థలంలోనే ఇల్లు కట్టించి ఇవ్వాలని, త్రాగునీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం, రహదారిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

లబ్ధిదారులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని తమకు కేటాయించిన స్థలము తమకే ఉండాలని కోరుతున్నారని, వారి కోరిక న్యాయబద్ధమైనవన్నారు. పొమ్మనలేక పొగబెట్టినట్లు మున్సిపాలిటీ సిబ్బంది తాము కట్టుకున్న ఇళ్ల ముందు చెత్త కుప్పలు పోయడంతో దుర్గంధం వస్తుందని, రోగాల బారిన పడుతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వానికైనా పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉంటుందని, నోటికి వచ్చిన ముద్దను తిరిగి లాక్కోవడం మంచిది కాదన్నారు. 370 మందిలో అందరూ కూడా కూలి చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వారేనని, అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నిరుపేదలే లబ్ధిదారులుగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి లబ్ధిదారులకు కేటాయించిన స్థలంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, డంపు యార్డును ఎత్తివేయాలని వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. లేనియెడల బాధితుల పక్షాన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని, సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం బాధితులకు వెన్నంటే ఉంటుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి నరేష్ పటేల్, లబ్ధిదారులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, పూదరి అనంత, పిక్కల కమల, దామెర సంతోష్, సత్తి సమ్మయ్య, గొర్రె స్వరూప, మాదాసు రవీందర్లతోపాటు 120 మందికి పైగా లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి.

**- తుడుం గణేష్ మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్**





ఈరోజు మాజీ మంత్రి మేడ్చల్ స్థానిక ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేలల కృషి చేస్తున్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మున్ముందు కూడా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కౌన్సిలర్ తుడుం గణేష్ తెలిపారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని ప్రైమరి హెల్త్ సెంటర్, మేడ్చల్ మండలం ఎల్లంపేట్ గ్రామంలోని దైవాలయం అనాథశ్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ తుడుం గణేష్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తుడుం గణేష్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి విశ్రాంతి అనేదే లేకుండా కృషి చేస్తున్న మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి మేడ్చల్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన మహా నాయకుడు మల్లారెడ్డి అని కొనియాడారు. మల్లారెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం సిఎంఆర్, మల్లారెడ్డి హాస్పటల్స్ తో ఉచిత వైద్య సేవలు నిర్వహించ్చారని తెలిపారు. అదేవిదంగా పేద విద్యార్థుల కోసం విద్యా సంస్థల్లో విద్య అందిస్తున్నారన్నారు. నాయకులకు, కార్యకర్తలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరించడంతో పాటు మేడ్చల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందీప్ గౌడ్, నాగార్జున రెడ్డి, పవన్, నవీన్, జీవరత్నం, నరసింహా, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రఘు, విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీనాద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటలను నిలుపుకోండి...

**- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వాగులో నిరసన...**
**- ఏళ్లు గడుస్తున్న మా కష్టాలు తీర్చరా...**
**- కేంద్ర మంత్రిని, స్థానిక ఎమ్మెల్యేను.. కోరిన గ్రామస్తులు...**

కబురు న్యూస్, శంకరపట్నం సెప్టెంబర్ 9



మాకు ఇచ్చిన మాట నిలుపుకొని తమ కష్టాలను తీర్చాలని గ్రామస్తులు వాగులో విన్నుత్త నిరసన సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని చర్ల పల్లె గ్రామస్తుల కష్టాలు తీర్చాలని గత కొన్ని ఏళ్ల నుండి పార్లమెంటు సభ్యులను, శాసన సభ్యులను గ్రామస్తులను కోరితే, ప్రతి ఎన్నికల్లో తమ కష్టాలు తీరుస్తామని గ్రామస్తులకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని పాలన కొనసాగించిన పార్లమెంటు సభ్యులు ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడంతో వర్షాకాలంలో చర్ల పల్లె గ్రామస్తుల తమ కష్టాలు అంతా ఇంత కాదని, గ్రామానికి చేరుకోవాలంటే వర్షాకాలంలో, కేశవపట్నం నుండి చర్ల పల్లెకు గ్రామస్తులతో పాటు హుస్నాబాద్ వరకు, సైదాపూర్ మండలం ఎగ్లాస్పూర్ గ్రామస్తులు నిత్యం వేలాదిమంది. పీల పాల లేకుండా ద్విచక్ర వాహనాల ద్వారా, ఇతర వాహనాలకు తో హుస్నాబాద్ మీద నుండి, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వరకు ప్రయాణాలు కొనసాగిస్తారని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్, కమలాపూర్, మానకొండూర్ శాసనసభ్యులుగా సేవలందించిన మాజీ ఎమ్మెల్యేలు, ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ చర్ల పల్లె గ్రామస్తులకు ఎన్నికల సమయంలో మాట ఇచ్చారని, ఇప్పటికైనా కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా రెండోసారి గెలిచి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వము ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బండి సంజయ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేసి గ్రామస్తుల, ప్రయాణికుల కష్టాలు తీర్చాలని గ్రామస్తుల ఆధ్వర్యంలో వాగులో నిరసన వ్యక్తం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ ఇన్చార్జి సూపర్డెంట్ గా పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి.

కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట సెప్టెంబర్ 9

జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిండెంట్ గా డాక్టర్ పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంచార్జ్ సూపరిండెంట్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వనరులతోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని భవిష్యత్తులో ఉన్నత అధికారుల దృష్టికి ఈ హాస్పిటల్ లో నెలకొన్న సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మేము మా సిబ్బంది పని చేస్తామని దానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ప్రస్తుతం హుజరాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో సజ్జనగా విధులు నిర్వహిస్తున్నానని కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ ఇన్చార్జి సూపర్డెంట్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు..



# గండ్లు పూడ్చిన చోట

## కట్ట ఎత్తు పెంచే పనులు వేగవంతం

● బుడమేరుకు వస్తున్న వరద ఉధృతిపై మంత్రి నారా లోకేశ్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు.

● ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో సమన్వయం చేసుకుంటూ పనులు మరింత వేగవంతమయ్యేలా లోకేశ్ చర్యలు చేపట్టారు

కబురు న్యూస్, విజయవాడ: :సెప్టెంబర్ 9





### బుడమేరు పరివాహక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్

బుడమేరు పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రదేశాల్లో నివసిస్తున్న ప్రజలు వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం ఆదేశాలు జారీ చేశారు. పరివాహక ప్రాంతంలో నిరంతరం భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. దీంతో బుడమేరుకు ఏ క్షణమైనా ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. గుణదల, సింగ్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలందరూ వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు తరలివెళ్లాలని ధ్యానచంద్ర ఆదేశించారు.



## వైకాపా పాపానికి విజయవాడ మునిగింది

● తెలుగుదేశం అధినేత చంద్రబాబును అరెస్ట్ చేసి నేటికి సరిగ్గా ఏడాది అయ్యిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

● చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేస్తే, ప్రజలు కన్నీళ్లు పెట్టుకున్నారని గుర్తుచేశారు.

● ఇప్పుడు ప్రజల కన్నీళ్లు చూడకూడదని చంద్రబాబు కష్టపడుతున్నారని చెప్పారు.

కబురు న్యూస్, విజయవాడ: :సెప్టెంబర్ 9

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును అరెస్టు చేసి నేటికి సరిగ్గా ఏడాది అయ్యిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేస్తే, ప్రజలు కన్నీళ్లు పెట్టుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రజల కన్నీళ్లు చూడకూడదని చంద్రబాబు కష్టపడుతున్నారని చెప్పారు. "నాడు ప్రజల తరపున పోరాడుతూ బస్సులో ఉన్నారు. ప్రజల కన్నీళ్లు తుడవడానికి ఇప్పుడూ బస్సులోనే ఉన్నారు. బుడమేరు కట్ట మీద మట్టి దోచుకెళ్లారు. వైకాపా చేసిన పాపానికి విజయవాడ మునిగిపోయింది. పడవలు తెచ్చి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీసే ప్రయత్నం చేశారు. 9 రోజులుగా చంద్రబాబు కలెక్టరేట్‌లోనే ఉండి.. కేంద్ర మంత్రులను పిలిపించుకుని వరద కష్టాలు,నష్టాలను వారికి వివరించారు." అని రవీంద్ర అన్నారు.

చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి ఏడాది అని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన్ని తప్పుడు కేసులతో అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఆ రోజు వార్తలో హెడ్‌లైన్ అయిందేమోకానీ, ప్రజలు నాటి అధికార వైకాపాని నామరూపాల్లేకుండా చేశారని అన్నారు. జగన్ అమరావతి మీదే కాదు, బెజవాడ మీద కూడా పగబట్టారని దుయ్యబట్టారు.

## వరద సహాయక చర్యలను వేగవంతం చేయండి



● వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు అత్యవసర సమీక్ష నిర్వహించారు.

● ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు, విజయవాడ వరద సహాయక చర్యలపై అచ్చెన్నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

● ఉత్తరాంధ్ర జిల్లాల్లో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

కబురు న్యూస్, అమరావతి :సెప్టెంబర్ 9

ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు, విజయవాడ వరద సహాయక చర్యలపై మంత్రి అచ్చెన్నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. తీర ప్రాంతాల్లో మత్స్యకారుల నివాస ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మత్స్యకారులను వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మత్స్యకారుల బోట్లను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రంలో 1.81 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు అధికారులు మంత్రికి వెల్లడించారు. అత్యధికంగా 1.39 లక్షల హెక్టార్లలో వరి పంటకు నష్టం జరిగిందన్నారు. రూ.141 కోట్ల మేర మత్స్య సంపదకు నష్టం వాటిల్లిందని.. కృష్ణా, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల్లో అధిక శాతం నష్టం జరిగిందని వివరించారు. మత్స్యకారుల 320 బోట్లు పూర్తిగా, 61 బోట్లు పాక్షికంగా, 257 వలలు దెబ్బతినడంతోపాటు, ఆరు జిల్లాల్లో మత్స్య సాగు చేసే ఇన్లాండ్ చెరువులు వరద, భారీ వర్షాల ప్రభావానికి గురయ్యాయని తెలిపారు. వరద సహాయక చర్యలు వేగవంతం చేయడంతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నష్టం పూర్తి స్థాయిలో అంచనా వేయాలని అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

## భారీ వర్షాలు,

### వరదలపై మరింత అప్రమత్తంగా ఉండాలి



ఏపీలో భారీ వర్షాలు, వరదలపై మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.



● ఏపీలో భారీ వర్షాలు, వరదలపై మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.

● బుడమేరు వరద నీటి ప్రభావం తగ్గినందున కొంత ఉపశమనం లభించిందని పేర్కొన్నారు.

● సాయంత్రానికి అన్ని ప్రాంతాలు వరద నుంచి బయటపడొచ్చని అంచనా వేశారు.

● వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయచర్యలపై అధికారులతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో పరిస్థితులపైనా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష చేపట్టారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కాకినాడ, ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లతో చంద్రబాబు మాట్లాడారు. వాహనాలు, వ్యక్తులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్లు వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కాల్వల్లో వరద ప్రవాహాలు, గట్ల పటిష్ఠతను డ్రోన్ల ద్వారా అంచానా వేయాలని సూచించారు. విజయవాడలో కొన్ని ఇళ్లు మినహా విద్యుత్ పునరుద్ధరణ పూర్తయిందని సీఎంకు అధికారులు వివరించారు. అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని.. వైద్య శిబిరాలు కొనసాగించాలని సీఎం ఆదేశించారు.

భారీ వర్షాల కారణంగా ఏలేరు రిజర్వాయర్‌లోకి వచ్చే నీరు.. పంపే నీటిని బ్యాలెన్స్ చేసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ముందస్తు చర్యల వల్ల ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని సూచించారు

## విద్యార్థులకు ముప్పు.. పాఠశాల భవనాన్ని కూల్చివేయించిన ఎమ్మెల్యే గంటా

● విశాఖ జిల్లా పద్మనాభం మండలంలోని బుడ్డివలసలో పాడుబడిన పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దగ్గరుండి పడగొట్టించారు.

కబురు న్యూస్, పద్మనాభం:సెప్టెంబర్ 9

విశాఖ జిల్లా పద్మనాభం మండలంలోని బుడ్డివలసలో పాడుబడిన పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దగ్గరుండి పడగొట్టించారు. అప్పటికప్పుడు జేసీబీని తెప్పించి ప్రమాదం జరగకుండా ముందస్తుగా కూల్చివేయించారు. గతం రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండటంతో.. పద్మనాభం, భీమిలి, ఆనందపురం మండలాల్లో ఎమ్మెల్యే శ్రీనివాస్ సోమవారం పర్యటించారు. బుడ్డివలస ప్రాథమిక పాఠశాల దుస్థితిని చూసిన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలిపోయే స్థితిలో ఉండటంతో పక్కనే తరగతి గదిలోని విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని గ్రహించి, వెంటనే జేసీబీ తెప్పించి కూల్చివేశారు. వీలైనంత త్వరగా భవన పునర్నిర్మాణం చేపడతామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.





# రిలేషన్‌షిప్‌లో చేదు అనుభవాలు

## నటి తమన్నా స్వానుభవం

కబురు సినిమా సెప్టెంబర్ 09..

రిలేషన్‌షిప్‌లో తాను కూడా కొన్ని చేదు అనుభవాలు ఎదుర్కొన్నానని నటి తమన్నా చెప్పారు. టీనేజ్‌లోనే తొలిసారి ప్రేమలో పడ్డానని.. కొన్ని కారణాలతో అది వర్కౌట్ కాలేదని తెలిపారు. తన జీవితంలో రెండు బ్రేకప్స్ ఉన్నాయని వివరించారు. ఇప్పటివరకూ రెండుసార్లు నా హృదయం ముక్కలైంది. ఆ సమయంలో నాకెంతో బాధగా అనిపించింది. టీనేజ్‌లో ఉన్నప్పుడే తొలి హార్ట్‌బ్రేక్ ఎదుర్కొన్నాను. ఒక వ్యక్తి కోసం నచ్చిన జీవితాన్ని వదులుకోవడం నాకు నచ్చలేదు. జీవితంలో ఏదో సాధించాలని.. కొత్త విషయాలు అన్వేషించాలనేది నా భావన. ఆ కారణంతోనే ఆ బంధం నిలవలేదు. ఆ తర్వాత మరో వ్యక్తితో కొంతకాలం రిలేషన్‌లో ఉన్నా. అయితే.. అతడు నాకు సెట్ కాదనిపించింది. ప్రతి చిన్న విషయానికీ అబద్ధం చెప్పేవాళ్లంటే నాకు ఇష్టం ఉండదు. అలాంటి వ్యక్తితో బంధాన్ని కొనసాగిస్తే ప్రమాదం అని అర్థమైంది. అలా అది కూడా ముగిసిపోయిందని తమన్నా తెలిపారు. రాజమౌళితో వర్క్ చేయడంపై స్పందిస్తూ.. బాహుబలి' కోసం నేను రాజమౌళితో కలిసి పని చేశాను. అద్భుతమైన వ్యక్తి. కమర్షియల్ చిత్రాల్లోనూ భావోద్వేగాలను కీలకంగా చూపిస్తారు. మూగజీవాలు–మనుషుల మధ్య ఉండే ఎమోషన్స్‌నూ చక్కగా తెరపైకి తీసుకువస్తారు. కథ చెప్పే విధానం బాగుంటుంది. ఆయన ప్రీ ప్రొడక్షన్ మరో స్థాయిలో ఉంటుంది. సీన్ ఏదైనా సరే.. నటీనటుల కంటే ముందు ఆయనే రిహార్సల్స్ చేస్తారు. 'బహుబలి'లో కొన్ని సన్నివేశాల్లో నేను విల్లు పట్టుకుని కనిపిస్తా. ఆ సీన్స్‌లో ఎలా యాక్ట్ చేయాలో ఆయనే నాకు వివరించి చెప్పారని తెలిపారు. దక్షిణాది చిత్రాల్లో ఎక్కువగా ఎమోషన్స్ ఉంటాయని.. భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారు సినిమా కథలు రాస్తారన్నారు. అనుకున్న కథను పూర్తిస్థాయిలో స్క్రీన్‌పైకి తీసుకు వచ్చేందుకు కష్టపడతారని కొనియాడారు. దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ వరుస ప్రాజెక్టులు చేస్తున్నారు తమన్నా. 'స్త్రీ 2'లో స్పెషల్ సాంగ్ చేశారు. ఆమె కీలక పాత్రలో నటిస్తున్న 'ఓదెల 2' చిత్రీకరణ దశలో ఉంది. తమన్నా కొంతకాలంగా విజయ్ వర్మతో రిలేషన్‌లో షిప్‌లో ఉన్న విషయం తెలిసిందే. 'లస్ట్ స్టోరీస్' సమయంలో తమ మధ్య రిలేషన్ మొదలైందని ఇప్పటికే ఈ జంట పలు సందర్భాల్లో తెలియజేసింది.

# రజనీకాంత్‌పై విఘ్నేష్ లైవ్ పాడ్‌కాస్ట్

## గిన్నిస్ రికార్డులో 50 గంటల నిర్విరామ ప్రదర్శన





కబురు సినిమా సెప్టెంబర్ 09..

సినీ పరిశ్రమలో రజనీకాంత్‌కు ఉన్న ఫాలోయింగ్ తెలిసిందే. తన నటన, స్టైల్‌తో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా ఈ సూపర్ స్టార్‌పై ఉన్న అభిమానాన్ని ఓ నటుడు వినూత్నరీతిలో చాటి గిన్నిస్ రికార్డును సొంతం చేసుకున్నారు. అతడి అభిమానానికి ఫిదా అయిన రజనీకాంత్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక మెసేజ్ పంపారు. నటుడు విఘ్నేశ్ చిత్ర పరిశ్రమకు చెందిన దర్శకులు, నటులు, రజనీ వీరాభిమానులతో లైవ్ పాడ్‌కాస్ట్ నిర్వహించారు. నిర్విరామంగా 50 గంటల పాటు తలైవాకు సంబంధించిన విశేషాలను పంచుకున్నారు. సెప్టెంబర్ 6న ప్రారంభమైన ఈ కార్యక్రమం సెప్టెంబర్ 8 సాయంత్రం 8 గంటల వరకు సాగింది. 50 గంటల లైవ్ చేసినందుకు విఘ్నేశ్‌ను అభినందిస్తూ దర్శకుడు శశికుమార్ గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న రజనీకాంత్.. విఘ్నేశ్‌కు ప్రత్యేకంగా వాయిస్ నోట్ పంపారు. 'విఘ్నేశ్ మిమ్మల్ని ఎలా ప్రశంసించాలో నాకు అర్థం కావట్లేదు. మీ అభిమానానికి మాటలు రావడం లేదు. 50 గంటలు ఇంటర్వ్యూ చేశారంటే చిన్న విషయం కాదు. హ్యాట్సాఫ్ టు యూ. మీ అభిమానానికి ప్రతిఫలంగా నేనేం ఇవ్వాలో తెలియట్లేదు. ఎప్పటికీ మీరు నా హృదయంలో ఉంటారు. లవ్ యూ' అంటూ రజనీ ఆనందం వ్యక్తంచేశారు. సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తలైవా వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. టి.జి.జ్ఞానవేల్ దర్శకత్వంలో 'వెట్టయాన్'లో నటించారు. తెలుగులో 'వేటగాడు' పేరుతో ఇది అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ'లో చేస్తున్నారు. ఇందులో దేవా పాత్రలో కనిపించ నున్నారు. నాగార్జున.. సైమన్‌గా, కలీషాగా ఉపేంద్ర నటిస్తున్నారు. సత్యరాజ్, శ్రుతిహాసన్, సౌబిన్ షాహిర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం విశాఖపట్నంలో కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు.

# యాక్షన్ డ్రామాగా దేవర మూవీ

## సందీప్ వంగాతో ఎన్టీఆర్ తదుపరి చిత్రంపై ర్యూమర్స్

కబురు సినిమా సెప్టెంబర్ 09..

ఎన్టీఆర్ నటిస్తున్న 'దేవర'లోని పాట విడుదలైన దగ్గర నుంచి రోజూ హీరో ఎన్టీఆర్ పేరు టాప్‌లో కొనసాగుతోంది. తాజాగా 'దేవర' ట్రైలర్ రిలీజ్ అప్‌డేట్ పంచుకోవడం, ఎన్టీఆర్ ప్రమోషన్స్ కోసం ముంబయి వెళ్లడం, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగాను కలవడం.. ఇలాంటి విశేషాలతో నేడు యంగ్ టైగర్ పేరు మీద పోస్టులు తెగ షేర్ అవుతున్నాయి. ఎన్టీఆర్ హీరోగా డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కిస్తున్న చిత్రం 'దేవర'. సెప్టెంబరు 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఎన్టీఆర్ ముంబయి వెళ్లారు. అక్కడ అభిమానులతో కలిసి సందడి చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు ఎక్స్‌లో షేర్ అవుతున్నాయి. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ చిత్రం ట్రైలర్ రేపు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సెప్టెంబర్ 10 సాయంత్రం 5.04 గంటలకు దీన్ని రిలీజ్ చేయనున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. అందులో ఎన్టీఆర్ పవర్‌ఫుల్‌లో కనిపిస్తున్నారు. కత్తి పట్టుకొని సముద్రంలో నడుస్తున్నట్లు చూపించారు. మూవీ యూనిట్ కొత్త పోస్టర్ రిలీజ్ చేయడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ముంబయి



వెళ్లిన ఎన్టీఆర్ అక్కడ స్టార్ దర్శకుడు సందీప్ వంగాను కలిశారు. ఈఫొటో బయటకు వచ్చిన దగ్గర నుంచి రకరకాల చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం సందీప్ వంగా 'స్పిరిట్' పనుల్లో బిజీగా ఉన్నారు. దీని తర్వాత ఎన్టీఆర్‌తో సినిమా తీసే అవకాశం ఉందని కొందరు చర్చించుకుంటున్నారు. మరికొందరు మాత్రం 'దేవర ప్రమోషన్ భాగంగా సందీప్ వంగా ఈ టీమ్‌ను ఇంటర్వ్యూ చేస్తారని అనుకుంటున్నారు. ఎన్టీఆర్– సందీప్‌ల ఫొటో మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. 'దేవర' టీమ్ ఇటీవల మూడో పాటను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. 'కొరమీనా నిన్ను కోసుకుంటా ఇయ్యాల... పొయిమీన మరిగిందె మస్సాలా...' అంటూ మొదలయ్యే ఈ పాటని రామజోగయ్య శాస్త్రి రచించగా, అనిరుధ్




రవిచందర్ స్వరపరిచారు. ఈ పాటలో ఎన్టీఆర్ డ్యాన్స్, జాన్వీ కపూర్ అందం, ఆ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని టాప్‌లో కొనసాగుతోంది. సెప్టెంబర్ 27న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల ఓవర్సీస్‌లో దీని ప్రీసేల్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. కొన్ని గంటల్లోనే 8లక్షలకు పైగా టికెట్స్ అమ్ముడయ్యాయి. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందు ఈ స్థాయిలో సేల్ అయ్యాయంటే ఇది రిలీజ్ అయ్యాక ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అనుకుంటున్నారు. ట్రైలర్ రిలీజ్ కంటే ముందే వన్‌మిలియన్ మార్క్ చేరుకుంటుందని అభిమానులు భావిస్తున్నారు. 'దేవర' విషయానికొస్తే.. 'జనతా గ్యారేజ్' తర్వాత హీరో ఎన్టీఆర్– డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రమిది. జాన్వీ కపూర్ ఈ మూవీతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత నేపథ్య కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సుధీర్ బాబు.. మా నాన్న సూపర్ హీరో

కబురు సినిమా సెప్టెంబర్ 09..





ఈ ఏడాది హరోంహర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్‌బాబు. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న తాజా చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. ఇప్పటికే ఫాదర్స్ డేసందర్భంగా రిలీజ్ చేసిన ప్రీలుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ షేర్ చేశారు.చేతక్ బండిపై కూరగాయలు తీసుకెళ్తున్న సుధీర్ బాబు, స్కూల్‌కెళ్తున్న చిన్నారికి షేక్ హ్యాండ్ ఇవ్వడం ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 'లూసర్' వెబ్‌సిరీస్ ఫేం అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వి సెల్యులాయిడ్, సీఏఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో విభిన్న కథాంశంతో ఈ మూవీని తెరకెక్కించబోతున్నామని ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు దర్శకుడు. ఈ మూవీలో సాయిచంద్, షాయాజీషిండే, రాజు సుందరం, శకాంక్, ఆమని, హర్షిత్ రెడ్డి ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి జై క్రిష్ సంగీతం అందిస్తుండగా..సునీల్ బలుసు నిర్మిస్తున్నారు.

# చిత్రసీమలో మరో పెళ్లి పెటాకులు

## విడాకులు తీసుకుంటున్నట్లు జయం రవి వెల్లడి

కబురు సినిమా సెప్టెంబర్ 09..

నటుడు జయం రవి సంచలన ప్రకటన చేశారు. 15 ఏళ్ల వివాహ బంధానికి ఆయన స్వస్తి పలికారు. భార్యతో విడాకులు తీసుకున్నట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా రవి తన భార్య ఆర్తితో విడాకులు తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ విషయాన్ని వివరిస్తూ ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఇద్దరం ఇష్టపూర్వకంగానే విడాకులు తీసుకుంటున్నట్లు రవి



నోట్‌లో తెలిపారు. జీవితం ఎన్నో అధ్యాయాల తో నిండిన ప్రయాణం. ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. మీలో చాలామంది నన్ను ఆదరించి నాకు మద్దతుగా నిలిచారు. అందుకే నేనెప్పుడు నా అభిమానులతో పారదర్శకంగా, నిజాయతీగా ఉంటాను. నేడు మీ అందరితో ఓ వ్యక్తిగత విషయాన్ని పంచుకుంటున్నా. ఈ విషయాన్ని భారమైన హృదయంతో మీకు చెప్పాల్సి వస్తోంది. ఎన్నో ఆలోచనలు, చర్చల తర్వాత నేను, నా భార్య ఆర్తి విడాకులు తీసుకోవాలనే కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నాం. తొందరపాటుతో ఈ నిర్ణయం తీసుకోలేదు. మా ఇద్దరి మంచి కోసమే ఇలా చేస్తున్నాం. మాతో పాటు మా కుటుంబ సభ్యుల గోప్యతను గౌరవించాలని మీ అందరినీ కోరుతున్నాను. ఈ విషయంపై ఆరోపణలు మానేయాలని అందరినీ కోరుతున్నా, ఇది పూర్తిగా మా వ్యక్తిగత విషయం. సినిమాల్లో నటిస్తూనే ఉంటాను. మీ అందరికీ వినోదాన్ని పంచడం కోసం కష్టపడతాను. ఎప్పటికీ మీ జయం రవిగా మీ గుండెల్లో ఉంటా. ఎప్పటికీ ఇలానే సపోర్ట్ అందిస్తారని ఆశిస్తున్నా' అని జయం రవి పేర్కొన్నారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com